**విలేకరులు కావలెను**

మనవార్త దినపత్రిక లో పనిచేయుటకు విలేకరులు కావలెను

తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్స్, మరియు నియోజక వర్గాల వారిగా మండల స్థాయి రిపోర్టర్లు కావలెను

Cell: 9247819181
8309605189



TITLE Code TEL TEL12230

# మన వార్త

ప్రజాగళానికి అక్షర రూపం

MANA VAARTHA





హైదరాబాద్,కరీంనగర్,పెద్దపల్లి,రాజన్న సిరిసిల్ల,వరంగల్ శనివారం 8 ఫిబ్రవరి 2025 పేజీలు : 5 వెల : 2.00


## మోదీతో నాగార్జున ఫ్యామిలీ




ప్రధాన మంత్రి నరేంద్ర మోదీతో టాలీవడ్ హీరో అక్కినేని నాగార్జున కుటుంబం భేటీ అయ్యింది. కుటుంబ సమేతంగా ప్రధాని మోడీని కలిసేందుకు అక్కినేని నాగార్జున, అమల, చైతన్య, శోభిత ధూళిపాళ్ల పార్లమెంటుకు వెళ్లారు.కాగా, హీరో నాగార్జున గతంలో పలుమార్లు ప్రధాని మోదీని కలిశారు. ఇటీవల టాలీవుడ్ దిగ్గజం అక్కినేని నాగేశ్వరరావుపై నరేంద్ర మోదీ ప్రశంసలు కూడా కురిపించారు. భారతీయ సినిమాకు నాగేశ్వరరావు చేసిన కృషిని 'మన్ కీ బాత్' కార్యక్రమంలో ప్రధాని నరేంద్ర కొనియాడారు. మోదీ చేసిన వ్యాఖ్యలకు హీరో నాగార్జున సోషల్ మీడియా వేదికగా స్పందించి ధన్యవాదాలు తెలిపారు. దివంగత నటుడు అక్కినేని నాగేశ్వరరావుపై యార్లగడ్డ లక్ష్మీప్రసాద్ అక్కినేని కా విరాట్ వ్యక్తిత్వ బుక్ లాంచ్ చేయాలని ప్రధాని నరేంద్ర మోదీని నాగార్జున కోరగా ఆవిష్కరించారు.

## ఏడుపాయల జాతరకు పకడ్బందీ ఏర్పాట్లు : కలెక్టర్ రాహుల్ రాజ్




మహాశివరాత్రి సందర్భంగా ఈనెల 26 నుంచి మూడు రోజులపాటు జరిగే ఏడుపాయల జాతర నిర్వహణకు పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ రాహుల్ రాజ్ అధికారులను ఆదేశించారు.ఏడుపాయలలో జరిగే జాతర నిర్వహణపై గురువారం కలెక్టరేట్?లో ఆయా శాఖల అధికారులతో చర్చించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఏడుపాయల జాతరకు లక్షలాదిగా భక్తులు తరలివస్తారు, దానిని దృష్టిలో ఉంచుకుని క్యూలైన్లు, షవర్లు, తాగునీటి వసతి, పార్కింగ్, వైద్య సౌకర్యం, పారిశుధ్య పనుల నిర్వహణ, గజ ఈతగాళ్లు, మెడికల్ క్యాంపును ఏర్పాటు చేయాలని చెప్పారు. ముఖ్యంగా జాతర సమయంలో పార్కింగ్ నియంత్రణ చాలా కష్టతరమవుతున్నందున పోలీసులు ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. సమావేశంలో అడిషనల్ కలెక్టర్ నగేశ్, డీఆర్వో భుజంగరావు, ఆర్డీవో రమాదేవి, నర్సాపూర్ ఆర్డీవో మహిపాల్ రెడ్డి, జిల్లా అధికారులు పాల్గొన్నారు.


మన వార్త
ప్రజాగళానికి అక్షర రూపం
MANA VAARTHA
epaper
చదవడానికి QR కోడ్‌ను స్కాన్ చేయండి
http://manavaartha.net
MANA VAARTHA


## ఆర్టీసీ కార్మికులను చర్చలకు

### ఆహ్వానించిన తెలంగాణ ప్రభుత్వం




ఈ నెల 10వ తేదీ సాయంత్రం నాలుగు గంటలకు చర్చలకు హాజరు కావాల్సిందిగా ఆర్టీసీ యాజమాన్యాన్ని, ఆర్టీసీ జేఏసీని ప్రభుత్వం ఆహ్వానించింది.తమ డిమాండ్లు నెరవేర్చని పక్షంలో ఫిబ్రవరి 9వ తేదీ లేదా ఆ తర్వాత ఎప్పుడైనా సమ్మెకు దిగుతామని టీజీఎస్ఆర్టీసీ జేఏసీ గత నెల 27న బస్ భవన్లో ఆపరేషన్స్ ఈడీకి సమ్మె నోటీసును అందజేసింది. 21 డిమాండ్లతో కూడిన సమ్మె నోటీసును అందజేయడంతో ఆర్టీసీ కార్మికులను ప్రభుత్వం చర్చలకు ఆహ్వానించింది. ఈ మేరకు కార్మిక శాఖ కమిషనర్ నోటీసులు జారీ చేశారు. సమస్యల పరిష్కారానికి చర్చలకు ఆహ్వానించినట్లు కార్మిక శాఖ ఒక ప్రకటనలో తెలిపింది. ప్రభుత్వంలో ఆర్టీసీని విలీనం చేయాలని, రెండు పీఆర్సీలను అమలు చేయాలని, 2021 వేతన సవరణను అమలు చేస్తూ ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా వేతనాలు చెల్లించాలని, ఎలక్ట్రిక్ బస్సులను ఆర్టీసీయే కొనుగోలు చేసి నడపాలని, ఇలా మొత్తం 21 డిమాండ్లను ప్రభుత్వం ముందు ఉంచింది.

## అక్రమ హోర్డింగ్లను తొలగించిన హైడ్రా అధికారులు



రంగారెడ్డి జిల్లా, శంషాబాద్ మున్సిపాలిటీ పరిధిలో హైడ్రా అధికారులు అక్రమ హోర్డింగులను తొలగించారు. బెంగళూరు జాతీయ రహదారికి ఇరువైపులా అనుమతులు లేకుండా ఏర్పాటు చేసిన హోర్డింగులను మున్సిపల్ అధికారులతో కలిసి హైడ్రా తొలగించింది. శంషాబాద్ మున్సిపాలిటీ పరిధిలో సుమారు 17 హోర్డింగ్లను అనుమతి లేకుండా ఏర్పాటు చేసినట్లు అధికారులు గుర్తించారు. మున్సిపల్ అధికారులు ఫిర్యాదు చేయడంతో హైడ్రా రంగంలోకి దిగి వాటిని తొలగించింది. అక్రమ హోర్డింగ్లపై చర్యలు కొనసాగుతాయని హైడ్రా అధికారులు తెలిపారు. ఇదిలా ఉండగా, నిర్మాణ రంగ వ్యర్థాలు, ఇతర వ్యర్థాలను అక్రమంగా డంప్ చేసే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని హైడ్రా నిర్ణయించింది. చెరువులు, నాలాలు, ఖాళీ స్థలాల్లో వ్యర్థాలు పోసే వాహనాలపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసింది. అక్రమంగా వ్యర్థాలు డంప్ చేస్తున్న నాలుగు టిప్పర్లను హైడ్రా డిజాస్టర్ రెస్పాన్స్ ఫోర్స్ బృందాలు సీజ్ చేశాయి.

## శభాష్ పోలీసన్న...

### సమయస్ఫూర్తితో ఓ మహిళ ప్రాణాన్ని కాపాడిన ఖాకీలు..!



ఆత్మహత్యయత్నానికి ప్రయత్నించిన వివాహితను కాపాడి ఇద్దరు పోలీసులు అందరి చేత శభాష్ అనిపించుకుంటున్నారు. ఒక మహిళ నిండు ప్రాణాన్ని కాపాడి, సమయానికి స్పందించి వృత్తిధర్మాన్నే కాదు.మానవత్వాన్ని చాటుకున్న ఆ ఇద్దరిపై ప్రశంసలు వెల్లువెత్తుతున్నాయి. ఈ సంఘటన రాచకొండ కమిషనరేట్ బాలాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. అసలేం జరిగింది.. ఆ వివరాలేంటి చూద్దాం.బాలాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో రాజు, తరుణ్ అనే ఇద్దరు కానిస్టేబుళ్ళుగా విధులు నిర్వర్తిస్తున్నారు. రోజువారీ లాగే గురువారం(ఫిబ్రవరి 6) విధుల్లో ఉండగా డయల్ 100కు ఒక సమాచారం అందింది. బాలాపూర్ గ్రామంలో ఓ వివాహిత ఆత్మహత్యకు పాల్పడుతుందని వచ్చిన ఆ సమాచారంతో వెంటనే స్పందించారు కానిస్టేబుళ్ళు రాజు, తరుణ్. హుటాహుటిన సంఘటనా స్థలానికి చేరుకున్నారు. తలుపులు బిగించుకుని లోపల ఓ మహిళ ఆత్మహత్యకు ప్రయత్నిస్తుండడంతో పెద్ద కర్ర సహాయంతో మూసి ఉన్న తలుపులను బద్దలు కొట్టారు.అప్పటికే చీరతో మెడకు ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడుతున్న ఆ మహిళను వెంటనే రక్షించారు. చీరను కోసేసి, క్షేమంగా మహిళను కిందకు దించారు. సమయానికి అక్కడికి చేరుకుని మహిళను కాపాడడంతో పెద్ద ప్రమాదం తప్పింది. ఆ మహిళతో మాట్లాడి తన సమస్య ఏంటో తెలుసుకునే ప్రయత్నం చేశారు. అసలు విషయం తెలుసుకుని కుటుంబసభ్యులతో మాట్లాడారు. మహిళను ఓదార్చి ధైర్యం చెప్పారు.ఘటనపై ఆ ఇద్దరు కానిస్టేబుళు స్పందిస్తూ.. బాలాపూర్ ప్రాంతంలో ఓ మహిళ ఆత్మహత్య యత్నానికి పాల్పడుతుందని స్థానికుల ద్వారా సమాచారం అందిందని అన్నారు. అందుకే వెంటనే ఘటనా స్థలికి చేరుకుని మహిళ ప్రాణాలను రక్షించడం జరిగిందని చెప్పారు. అయితే.. సమయానికి స్పందించి మహిళ ప్రాణాలను కాపాడిన ఇద్దరు కానిస్టేబుళ్లను స్థానికులు మరియు తోటి సిబ్బంది అభినందించారు.

## హనుమకొండ డిప్యూటీ ట్రాన్స్‌పోర్ట్ కమిషనర్‌పై ఏసీబీ దాడులు




హన్మకొండ డిప్యూటీ ట్రాన్స్‌పోర్ట్ కమిషనర్ పుప్పాల శ్రీనివాస్.. ఆదాయానికి మించిన ఆస్తులు కూడబెట్టినట్లు ఆరోపణలు రావడంతో ఏసీబీ అధికారులు సోదాలు నిర్వహించారు.హన్మకొండలోని ఆయన అద్దె ఇంటితో పాటు, జగిత్యాల, హైదరాబాద్‌లోని వారిబంధువుల ఇళ్లలోనూ ఏకకాలంలో అధికారులు సోదాలు చేపట్టారు. మొత్తం ఎనిమిది చోట్ల ఈ సోదాలు జరిగాయి. కరీంనగర్ డీఎస్పీ రమణమూర్తి నేతృత్వంలోని ఏసీబీ అధికారులు ఈ సోదాలు నిర్వహించారు.ఏసీబీ అధికారులు సోదాల్లో భారీ ఎత్తున అక్రమ ఆస్తులు బయటపడినట్లు తెలుస్తోంది. పుప్పాల శ్రీనివాస్ రూ.5 కోట్లకు పైగా విలువైన ఆస్తులను కూడబెట్టినట్లు అధికారులు ప్రాథమికంగా కనుగొన్నారు.

### యువచైతన్య దీపం పౌండేషన్ ఆధ్వర్యంలో

## వార్షికోత్సవ వేడుకలు..




వేములవాడ ఫిబ్రవరి 07 ( మన వార్త ప్రతినిధి దెబ్బట్టి ప్రవీణ్ )వేములవాడ పట్టణంలోని శుక్రవారం రోజున యువ చైతన్య దీపం ఫౌండేషన్ వ్యవస్థాపకులు శేఖర్ సేనాపతి ఆధ్వర్యంలో ఫౌండేషన్ 11 వసంతాలు పూర్తిచేసుకుని 12 వసంతంలోకి అడుగుపెడుతున్న శుభ సందర్భంగా వార్షికోత్సవ వేడుకలు వేములవాడ పట్టణంలోని చెక్కపల్లి చౌరస్తా తెలంగాణ విగ్రహం వద్ద 11 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఫౌండేషన్ వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ అధ్యక్షులు శేఖర్ సేనాపతి కేక్ కటింగ్ నిర్వహించడం జరిగింది. ఫౌండేషన్ అధ్యక్షులు మాట్లాడుతూ బీద కుటుంబాలకు తమ ఫౌండేషన్ ఎల్లవేళలా సహాయ సహకారాలు అందిస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు సాగారం వెంకటస్వామి , పట్టణ బీసీ సెల్ అధ్యక్షులు నాగుల రాము గౌడ్, ఫౌండేషన్ మైనార్టీ అధ్యక్షులు ఎండి రజాక్, ఫౌండేషన్ నియోజకవర్గం ఇంచార్జ్ కాసర్ల భాస్కర్, మరియు శుక్రవారం రోజున యువ చైతన్య దీపం ఫౌండేషన్ లో సభ్యత్వం తీసుకున్న కోనరావుపేట అధ్యక్షులు జింక శ్రీనివాస్, అర్బన్ అధ్యక్షులు జడల రాజశేఖర్, ఫౌండేషన్ టీం సభ్యులు పాల్గొనడం జరిగింది.

## కెనాల్ ద్వారా నీటిని వెంటనే విడుదల చేయాలి బీజేపీ యువ నాయకుడు శ్రీరామ్ కనకరాజు



**గజ్వేల్ ఫిబ్రవరి 07(మన వార్త ప్రతినిధి జీ మురళి)** కొండపోచమ్మ రిజర్వాయర్ నుండి సంగారెడ్డి వెళ్లే కెనాల్ కు నీటిని వెంటనే విడుదల చేయాలని సిద్దిపేట జిల్లా గజ్వేల్ మండలం ధర్మారెడ్డి పల్లి గ్రామానికి చెందిన బిజెపి యువ నాయకుడు శ్రీరామ్ కనకరాజు అన్నారు శుక్రవారం సిద్దిపేట జిల్లా గజ్వేల్ మండలం ధర్మారెడ్డి పల్లి గ్రామంలో కెనాల్ వద్ద రైతులతో కలిసి నిరసన వ్యక్తం చేసిన బిజెపి గ్రామ శాఖ బూత్ అధ్యక్షుడు శ్రీరామ్ కనకరాజు మాట్లాడుతూ గత ప్రభుత్వం హయాం లో కొండ పోచమ్మ జలాశయం నుండి కెనాల్ ద్వారా చెరువులు, కుంటలు నింపడం వల్ల భూగర్భ జలాలు సమృద్ధిగా పెరిగి, పంటలు బాగా పండాయని. ఈ కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత కెనాల్ ద్వారా నీరు విడుదల చేయక పోవడం వల్ల భూగర్భ జలాలు అడుగంటి రైతులకు నష్టం వాటిల్లుతుందని, రైతు బాగుంటే దేశం బాగుంటుందని కాంగ్రెస్ ప్రభుత్వం కొండ పోచమ్మ జలాశయం నుండి సంగారెడ్డి వెళ్లే కెనాల్ కు వాటర్ వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలలో పోచయ్య, రమేష్, కిష్టయ్య,కళ్యాణ్,రైతులు గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేద కుటుంబానికి చేయూత అందించిన దాతలు..



**హుజరాబాద్,ఫిబ్రవరి 07( మన వార్త ప్రతినిధి):**హుజరాబాద్ పట్టణ కేంద్రంలోని శిశు మందిర్ దగ్గర లో ప్రతాపు వెంకటమ్మ-ఆదిరెడ్డి ల రెండవ కుమారుడు ప్రతాపు నాగరాజు (40) జీవనోపాధి నిమిత్తం హైదరాబాదుకు వెళ్లి భావన నిర్మన కార్మికునిగా (సుతారిగా) పనిచేస్తుండగా రెండు కిడ్నీలు చెడిపోయి గత శుక్రవారం రోజున మరణించాడు. ఆర్థిక ఇబ్బందుల కారణంగా అంత్యక్రియలను నేరుగా స్మశాన వాటికలో అంత్యక్రియలు చేశారు. దశదిన కర్మ కార్యక్రమం చేయలేని పరిస్థితిలో ఉండగా ఇంటి దగ్గరలో ఉన్న మునుగంటి రవీందర్ రిటైర్డ్ వర్క్ ఇన్స్పెక్టర్ ఎస్ ఆర్ ఎస్ పి రూ ,2000 నగదు మరియు గంగిశెట్టి జగదీశ్వర్ 25 కిలోల బియ్యం అందించి మానవత్వాన్ని చాటుకున్నారు. గతంలో వీరి కోడలు క్యాన్సర్ తో మరణించగా రవీందర్ మరియు జగదీశ్వర్ పదివేల రూపాయలు నగదు సహాయం చేశారు. దాతలు ముందుకు వచ్చి తోచిన సహాయం చేయాలని కోరుతున్నారు.

## ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు బుక్స్,పెన్నులు పంపిణీ



**గజ్వేల్ ఫిబ్రవరి 07(మన వార్త ప్రతినిధి జీ మురళి)** సిద్దిపేట జిల్లా మర్కుక్ మండలం అంగడి కిష్టపూర్ గ్రామ ప్రభుత్వ పాఠశాల విద్యార్థిని విద్యార్థులకు ప్రముఖ వ్యాపారవేత్త కళ్లెపు నవీన్ రావు,బి ఆర్ ఎస్ యువ నాయకుడు చెప్యాల రాజేశ్వర్ రావు ఆధ్వర్యంలో బుక్స్,పెన్నులు పంపిణీ చేశారు అనంతరం వారు మాట్లాడుతూ మానవ సేవే మాధవ సేవ అని విద్యార్థిని విద్యార్థులకు బుక్ మెటీరియల్ అందజేయడం జరిగిందని విద్యార్థిని విద్యార్థులు చిన్ననాటి నుంచి ఒక లక్ష్యం ఏర్పాటు చేసుకుని విద్యను అభ్యసించి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని, గ్రామానికి తల్లి తండ్రులకు మంచి పేరు తెచ్చుకోవాలని ఆకాంక్షించారు ఈ కార్యక్రమంలో గ్రామ తాజా మాజీ సర్పంచ్ లక్ష్మి రాములు గౌడ్,పాఠశాల చైర్మన్ బాలరెడ్డి,పాఠశాల అధ్యాపకులు, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## అండర్ పాస్ రోడ్డు నిర్మాణం చేపట్టాలి...



**-ప్రజల ప్రాణాలు కాపాడాలంటూ మంత్రికి వినతి..**

**యాదాద్రి భువనగిరి జిల్లా ఫిబ్రవరి / 07 / మన వార్త జిల్లా ప్రతినిధి**

భువనగిరి ప్రభుత్వం ఐటిఐ దగ్గర నేషనల్ హైవే రామకృష్ణాపురం పెంచికల్ పహాడ్ తో పాటు ఇతర గ్రామాలకు వెళ్లడానికి అండర్ పాస్ రోడ్ నిర్మాణం చేపట్టాలని శుక్రవారం రోజు మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డికి అండర్ పాస్ నిర్మాణ సాధన కమిటీ ఆధ్వర్యంలో వినతిపత్రం ఇవ్వడం జరిగింది. సిపిఎం మండల కార్యదర్శి పల్లెర్ల అంజయ్య , నిర్మాణ సాధన కమిటీ కన్వీనర్ సిల్వర్ ఎల్లయ్య మాట్లాడుతూ భువనగిరి పట్టణ బైపాస్ లోగల ప్రభుత్వ ఐటిఐ దగ్గర రామకృష్ణాపురం , పెంచికల్ పహాడ్ నుండి వేములకొండ వరకు భువనగిరి , వలిగొండ , ఆత్మకూరు , మోటకొండూరు నాలుగు మండలాలకు సంబంధించిన 40 గ్రామాల ప్రజలు యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రమైన తరువాత ఇతర ప్రాంతాల నుండి విద్య వైద్యం ఉపాధి వ్యాపారాలు వివిధ వృత్తులకు సంబంధించిన వారు రైతులు రోజువారి అవసరాల కోసం పలువురు నేషనల్ హైవే ను దాటి ప్రయాణాన్ని కొన సాగిస్తున్నారు. హైవే దాటడానికి సరైన రోడ్డు మార్గం లేక ప్రమాదాలకు గురై వందలాదిమంది ఇప్పటికే ప్రాణాలు పోగొట్టుకొని కాళ్లు చేతులు విరిగి వికలాంగులుగా మారి ఆర్థికంగా చిక్కిపోయి ఆయా కుటుంబాలు రోడ్డున పడ్డా పరిస్థితి నెలకొంది. ఈ ప్రాంత వాసులు బుగ్గ కిష్టయ్య , చీమలకొండూరు దయ్యాల బాలరాజు కేర్చిపల్లి , జీ. సత్తిరెడ్డి పోచంపల్లి వారు మరణించడం జరిగింది. వీరితోపాటు వివిధ ప్రాంతాల వారు మరో 14 మంది మరణించారు. సుమారు 80 మంది అంగవైకల్యంతో వికలాంగులుగా మారారు. పలుమార్లు ప్రజలు వివిధ పార్టీలకు సంబంధించిన నాయకులు ఆందోళనలు పోరాటాలు నిరసన దీక్షలు ధర్నాలు చేపట్టి అధికారుల ప్రభుత్వం దృష్టికి తీసుకురావడం జరిగింది. నేటికి సమస్య పరిష్కారం గాక అనేక మంది ప్రాణాలు కోల్పోయారు. ఈ సందర్భంగా భువనగిరి ప్రభుత్వ ఐటిఐ దగ్గర నేషనల్ హైవే దాటి రామకృష్ణాపురం , పెంచికల్ పహాడ్ తోపాటు నాలుగు మండలాలు ఇతర గ్రామాలకు వెళ్లడానికి అండర్ పాస్ రోడ్డు నిర్మాణం తక్షణమే చేపట్టి ప్రజల ప్రాణాలు కాపాడాలని డిమాండ్ చేశారు.

## తెలంగాణ రాష్ట్రంలోని ఆడపడుచులకు తప్పుడు వాగ్దానాలను చేసిన కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రశ్నించిన



**-ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు...**

**కూకట్పల్లి ఫిబ్రవరి 7, మన వార్త ప్రతినిధి.**

కొత్తగా పెళ్లి చేసుకున్న వారికి లక్ష రూపాయలతో పాటు తులం బంగారం ఇస్తానని హామీ ఇచ్చిన రేవంత్ రెడ్డి నీ తులం బంగారం ఎక్కడ పోయిందని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ప్రశ్నించారు. కూకట్ పల్లి, బాలనగర్ మండలాల్లో కళ్యాణ లక్ష్మి షాది ముబారక్ లబ్ధిదారులకు స్థానిక కార్పొరేటర్లు కార్పొరేటర్లు మందడి శ్రీనివాసరావు , సబిహా గౌసుద్దీన్, జూపల్లి సత్యనారాయణ, ఆవుల రవీందర్ రెడ్డి, పండల సతీష్ గౌడ్, ముద్దం నర్సింహ యాదవ్ ,మహేశ్వరి శ్రీహరి, ఎమ్మార్వో తో కలిసి 290 చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు మాట్లాడుతూ దేశంలో ఎక్కడలేని విధంగా తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ కళ్యాణ లక్ష్మి పథకాన్ని తీసుకువచ్చి పేదింటి కుటుంబాలకు అండగా నిలిచిన తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ అని అన్నారు. ఎన్నికల్లో గెలవడం కోసం రేవంత్ రెడ్డి తప్పుడు ప్రచారాలు చేశాడు తప్ప ప్రజలకు ఇచ్చిన హామీలు ఏమి నెరవేర్చలేదని ఎమ్మెల్యే అన్నారు. కళ్యాణ లక్ష్మితో పాటుగా తులం బంగారం ఇస్తారనే ఆశతోనే ఆడపడుచులు కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి గెలిపిస్తే వారికి మొండి చేయి చూసిన కాంగ్రెస్ ప్రభుత్వం రాబోయే కళ్యాణ లక్ష్మి చెక్కులతో పాటుగా తులం బంగారం ఆడపడుచులకు ఇవ్వకపోతే ఊరుకోమని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు హెచ్చరించారు.

## మేడ్చల్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసేందుకు వచ్చిన యువతిని గర్భవతి చేసిన కీచక కానిస్టేబుల్ సుధాకర్ రెడ్డి



**మేడ్చల్ జిల్లా ఫిబ్రవరి 7 మనవార్త జిల్లా ప్రతినిధి :** మేడ్చల్ జిల్లాలో దారుణం జరిగింది ఓ కేసు విషయంలో డబ్బులు వచ్చేలా చూడాలంటూ మేడ్చల్ పోలీస్ స్టేషన్ కు వచ్చిన ఓ స్థానిక మహిళ(31)తో పరిచయం పెంచుకున్నాడు కానిస్టేబుల్ సుధాకర్రెడ్డి. మాయమాటలు చెప్పి తన వలలో వేసుకున్నాడు.ఆమెకు న్యాయం చేస్తానని చెప్పి చివరికి గర్భవతిని చేశాడు. బాధితురాలి ఫిర్యాదుతో విషయం వెలుగులోకి వచ్చింది.మేడ్చల్ పోలీస్ స్టేషన్లో సుధాకర్ రెడ్డి అనే వ్యక్తి కానిస్టేబుల్గా పని చేస్తున్నాడు. అతని వద్దకు గతేడాది మార్చి 21వ తేదీన ఓ మహిళ డబ్బుల విషయంలో తనని కొందరు ఇబ్బంది పెడుతున్నారని తనకు ఆ డబ్బులు వచ్చేలా చూడాలంటూ మహిళ ఫిర్యాదు చేసింది. అయితే ఆమె నెంబర్ తీసుకున్న సుధాకర్ రెడ్డి మెల్లిగా పరిచయం పెంచుకున్నాడు. న్యాయం చేస్తానని నమ్మించి మహిళను ఇంటికి రప్పించి పెళ్లి చేసుకుంటానని నమ్మబలికి అత్యాచారం చేశాడు.అమ్మానాన్నలకు పరిచయం చేస్తానని చెప్పి మరోసారి ఇలాగే ఇంట్లో తన అమ్మానాన్నలకు పరిచయం చేస్తానని చెప్పి ఇంటికి పిలిపించుకున్నాడు. పెళ్లి విషయం మాట్లాడుదామని భార్యలేని టైమ్ లో ఇంటికి రప్పించి ఇలా పలుసార్లు అత్యాచారం చేశాడు. ఈ క్రమంలో మహిళ గర్భవతి అయింది. దీంతో తనను కచ్చితంగా పెళ్లి చేసుకోవాల్సిందేనని మహిళ సుధాకర్ పై ఒత్తిడి పెంచడం మొదలుపెట్టింది.దీంతో ఆమె అబార్షన్కు ఒత్తిడి చేసి మందులు మింగించాడు సుధాకర్ . అంతేకాకుండా తన భార్య సింధూజ, స్నేహితుడు కళ్యాణ్గౌడ్తో కలిసి ఆమె పై దాడి చేయించాడు.దీంతో బాధితురాలు కానిస్టేబుల్ సుధాకర్ పై సీపీ కార్యాలయంలో ఫిర్యాదు చేసింది. బాధితురాలి ఫిర్యాదుతో గురువారం సుధాకర్రెడ్డిని అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించారు పోలీసులు అతనికి సహకరించిన సింధూజ, కళ్యాణ్గౌడ్ లపై కేసు నమోదు చేశారు.

## బాబు అపరేషనుకు 15వేల ఆర్థిక సాయం అందజేత



**-మై వేములవాడ చారిటబుల్ ట్రస్ట్...**

**-ప్రాణంతో పోరాడుతున్న చిన్నారి బాబుకు మన వంతు సహకారం అందిద్దాం....**

**వేములవాడ ఫిబ్రవరి 07 ( మన వార్త ప్రతినిధి దెబ్బట్టి ప్రవీణ్ )**

వేములవాడ పట్టణం, అంబేద్కర్ నగర్ కు చెందిన ఆరెల్లి విజయ్ కుమారుడు ఊపిరితిత్తు లలో రక్తస్రావంతో బాధ పడుతుండగా సిరిసిల్ల కరీంనగర్ హాస్పిటల్స్ చుట్టూ తిరిగినా ఫలితం లేకపోవడంతో హైదరాబాద్ అంకుర హాస్పిటలుకు తీసుకుని వెళ్లినట్లు అక్కడ ఐసియూలో చికిత్స జరుగుతున్నట్లు అబ్బాయి తండ్రి విజయ్ తెలియ జేస్తూ చిన్నారి పాపకు ఆపరేషనుకు మీవంతు సహాయ సహకారాలు అందించండి అని మై వేములవాడ చారిటబుల్ ట్రస్ట్ సభ్యులను కోరడంతో ట్రస్టు మరియు ఇతర సోషల్ మీడియా గ్రూపులో పోస్ట్ చేయడం జరిగింది. దాతలు మానవతా దృక్పథంతో స్పందించి 14319/- రూపాయలు ఆర్థిక సాయం అందించ డంతో ట్రస్ట్ ద్వారా మరి కొంతకలిపి చిన్నారిబాబు ఆపరేషనుకు 15వేల రూపాయాల చెక్కు ఆర్థిక సాయంగా భాదితుని కుటుంబ సభ్యులకు అందజేయడం జరిగిందని ట్రస్టు నిర్వాహకులు మధు మహేష్ తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ట్రస్టు సభ్యులు మధు మహేష్, వొడ్యాల వేణు, పొలాస రాజేందర్, తోట రాజు, నంది సాయికుమార్, నాగుల నాగరాజు, చింతల లక్ష్మణ్ మరియూ బాధితుని కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ విజయం



**-సుఖేందర్ రెడ్డి...**

**గజ్వేల్ ఫిబ్రవరి07(మన వార్త ప్రతినిధి జీ మురళి)**

రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ జయకేతనం ఎగురవేస్తుందని తాజా మాజీ సర్పంచ్ సుఖేందర్ రెడ్డి అన్నారు శుక్రవారం సిద్దిపేట జిల్లా గజ్వేల్ మండలం ధర్మారెడ్డి పల్లి గ్రామంలో గ్రామ తాజా మాజీ సర్పంచ్ సుఖేందర్ రెడ్డి మాట్లాడుతూ రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ జయకేతనం ఎగురవేస్తుందని,ఎన్నికల్లో ఇచ్చిన హామీలు దశలవారీగా నెరవేరుస్తూ, ప్రజాదరణ పొందుతూ, ప్రజా పాలన కొనసాగిస్తున్న కాంగ్రెస్ పార్టీ మీద ప్రతిపక్ష పార్టీలు ఆరోపణలు చేస్తూ ప్రజలను తప్పు దోవ పట్టిస్తున్నాయి అని,కాంగ్రెస్ పార్టీ ప్రజల పార్టీ అన్ని, అన్ని వర్గాల ప్రజలకు మేలు చేపించే పార్టీ కాంగ్రెస్ పార్టీ అని అన్నారు.

## మతసామరస్యాలకుప్రతీకగా జీడిపల్లి హజ్రత్ ఖాజాబందె నవాబ్ ఉర్సుజాతర



**ఫిబ్రవరి 7 మన వార్తా ప్రతినిధి**

**-ఐక్యత ఫౌండేషన్ చైర్మన్...**

**-టి.ఏ.ఎస్.కె.-సి.ఓ.ఓ.సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డిలి....**

కల్వకుర్తి మండలంలో పర్యటించిన టాస్క్ - సి.ఓ.ఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి.జీడిపల్లి హజ్రత్ ఖాజాబందే నవాబ్ ఉర్సు జాతరకు హాజరైదర్గా వద్ద పూజ కార్యక్రమంలో పాల్గొని, ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించడం జరిగింది,ఈ సందర్భంగాసుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి మాట్లాడుతూ మత సామరస్యానికి ప్రతీకగా నిలిచే ఉర్సు ఉత్సవాల్లో పాల్గొనడం ఆనందంగా ఉందని తెలియజేశారు. ఈకార్యక్రమంలోయువజన కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి అనిల్ గౌడ్,మండల అధ్యక్షులు బాలరాజు,స్థానిక నాయకులు అంజి,కిష్టారెడ్డి,రమేష్ గౌడ్,కె.రఘు, దండిగయ్య,శ్రీశైలం,కెంచే శ్రీశైలం,రాములు,యాదయ్య,యాదిరెడ్డి,గణేష్ చారి,భాస్కర్,వెంకటయ్య లతో పాటు ఐక్యత ఫౌండేషన్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## భద్రాద్రి కొత్తగూడెం బ్యాడ్మింటన్ టోర్నమెంట్ పోటీలు




**-హాజరైన కలెక్టర్ జీవి పాటిల్ ఎమ్మెల్యే కూనంనేని టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు...**

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఫిబ్రవరి 7 (మన వార్తా ప్రతినిధి)**

భద్రాద్రి కొత్తగూడెం ఈ నెల 9 వరకు భద్రాద్రి జిల్లా కేంద్రం కొత్తగూడెంలో జరగనున్న సుధాకర్ రెడ్డి మెమోరియల్ బ్యాడ్మింటన్ టోర్నమెంట్ ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ పోటీల ప్రారంభోత్సవ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ , ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, నాగా సీతారాములు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు ఇంటరనేషనల్ బ్యాట్మింటన్ కోచ్ స్వర్గీయ గుజ్జుల సుధాకర్ రెడ్డి మోమోరియల్ పేరిట వరుసగా రాష్ట్ర స్థాయి బ్యాట్మింటన్ పోటీలు నిర్వహిస్తున్న సావిత్రి సుధాకర్ రెడ్డి ని అభినందించారు.

# సైబర్ క్రైమ్ అవగాహన....



**కంభరావుపేట ఫిబ్రవరి 7 మన వార్త ప్రతినిధి** కొత్తపల్లి ప్రభుత్వ పాఠశాలలో శ్రీనివాస్ రెడ్డి .సైబర్ క్రైమ్ మరియు షీ టీం సిబ్బంది విద్యార్థులకు అవగాహన కల్పించారు. సైబర్ క్రైమ్ పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. షీ టీం మరియు సైబర్ క్రైమ్ సిబ్బంది సాయి కిరణ్, శిరీష లు మాట్లాడుతూ సమాజంలోని భారతీయ యువత ఏ రకంగా సైబర్ క్రైమ్ కి గురవుతున్నారో దాని బారి నుండి ఎలా తప్పించుకోవాలో క్షుణ్ణంగా వివరించారు. ఎవరైనా సైబర్ ప్రాడు కి గురైనట్లయితే కేవలం గంటలోపే 1930 కి కాల్ చేసినట్లయితే నష్టం జరగకుండా జరిగిన నష్టాన్ని తిరిగి రికవరీ చేసుకునే అవకాశం ఉంటుందని వివరించారు. విద్యార్థులు ఆన్లైన్ బెట్టింగులు, ఆన్లైన్ గేమ్ లకు పాల్పడి మోసపోవద్దని కోరారు. మహిళలు సోషల్ మీడియాలో తమ కుటుంబ సభ్యులకు సంబంధించిన ఫోటోలు షేర్ చేయకూడదని, అపరిచిత వ్యక్తుల నుండి ఫోన్ కాల్ వస్తే వారితో మాట్లాడకూడదని ఎవరితో ఏమైనా సమస్యలు ఉన్న పక్షంలో తమకు తెలియజేస్తే వారి పేరును గోప్యంగా ఉంచి వారి సమస్యను పరిష్కరిస్తామన్నారు. అత్యవసర పరిస్థితులలో సమస్య ఎదురైతే షీ టీం నెంబర్ 8712656425 కు కాల్ చేయాలని పేర్కొన్నారు.

# రామా బాయి జయంతి వేడుకలు...



**గంభీరావుపేట ఫిబ్రవరి 7 మన వార్త ప్రతినిధి** జై తెలంగాణ మాల మహానాడు రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు దోసల చంద్రం ఆధ్వర్యంలో తల్లి రమాబాయి అంబేద్కర్ 127 వ జయంతి వేడుకలు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. జిల్లా అధ్యక్షులు దోసల చంద్రం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దోసల ఉపేంద్ర మాట్లాడుతూ అంబేద్కర్ లండన్ లో చదువుకున్న సమయంలో బరోడా సంస్థానం నుంచి డబ్బు పంపడం కుదరదని ఒక ఉత్తరం అంబేద్కర్ ముట్టింది.ఆ సమయంలో అంబేద్కర్ కి ఏం చేయాలో అర్థం కాలేదు నెల రోజులు గడిచింది యూనివర్సిటీ వారు చదువు ఆపేసి ఇండియాకు వెళ్లిపోమని చెప్పారు.ఆ సమయంలో అంబేద్కర్ అమ్మ రమాబాయికి ఉత్తరం రాశాడు.. నాకు బరోడా సంస్థానం డబ్బు పంపడం ఆపేసింది ఇక్కడ రోజుకు ఒక బన్ను తిని కాలం గడుపుతున్నాను.ఎలాగైనా ఈ కోర్సు చేయాలి కాబట్టి నీ వద్ద ఏమైనా డబ్బులు ఉంటే పంపించు అని ఉత్తరం రాశాడు.నా వద్ద పేడ పిడకలు అమ్మగా వచ్చిన డబ్బు 17 రూపాయలు మాత్రమే ఉంది అయితే ఆ డబ్బు మీకు పంపితే బాబు అనారోగ్యంతో ఉన్నాడు బాబుకి డాక్టర్ వద్ద చూపించాలి కాబట్టి నేనేం చేయాలో నాకు అర్థం కావడం లేదని అంబేద్కర్ కి ఉత్తరం రాసింది రమాబాయి.నా దేశంలో లక్షల మంది చిన్నారులు తిండికి లేక ఆరోగ్యం సరిగా లేక ఏదో ఒక కారణంతో చనిపోతున్నారు వాళ్ళందరికీ న్యాయం జరగాలంటే నేను తప్పకుండా చదవాలి కాబట్టి మీ వద్ద ఉన్న 17 రూపాయలు నాకు పంపమని ఆర్డర్ వేశాడు అంబేద్కర్ రమాబాయి కి కూడా అంబేద్కర్ చెప్పింది నచ్చింది ఇప్పటికిప్పుడు మధ్యలో చదువు ఆపేస్తే ఇన్నాళ్లు పడ్డ శ్రమ అంతా వేస్ట్ అవుతుందని ఆమె దగ్గర ఉన్న డబ్బు పంపింది.కొన్నాళ్ళకు బాబు చనిపోయాడు ఇదే విషయాన్ని అంబేద్కర్ కి రమాబాయి ఉత్తరం రాసింది.ఆ సమయంలో అంబేద్కర్ చెప్పిన మాటలు ఏమిటో తెలుసా.ఆరోజు రమాబాయి తన బిడ్డలను చంపుకుని ఈరోజు దేశంలో ఉన్న ఆడపడుచులకు స్వతంత్రాన్ని ఇవ్వగలిగింది.బడుగు బలహీన వర్గాలకు ఆధిపత్య సామాజిక వర్గాలతో కలిసి అన్ని రంగాలలో పోటీ పడడానికి అవకాశం కల్పించింది రమాబాయి ఆమె ఆశయ సాధనలో మనమందరం కొనసాగాలని పిలుపునివ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు లక్కం బాబు జిల్లా అధికార ప్రతినిధి పిట్ల రఘు జీడి బాల్ కుమార్ దోసల సురేందర్ దాసరి స్వామి గాదం నారాయణ లక్కం నాంపల్లి మద్దెల రమేష్ ప్రభాకర్ కడారి సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## పొత్నక్ రోజాకి నివాళులర్పించారు మంత్రి కోమటిరెడ్డి వేంకటరెడ్డి



**-పాల్గొన్న ప్రభుత్వ విప్ ఆలేరు శాసనసభ్యులు బీర్ల అయిలయ్య..**

**యాదాద్రి భువనగిరి జిల్లా ఫిబ్రవరి / 07 / మన వార్త జిల్లా ప్రతినిధి** యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి పట్టణ సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు , టీపీసీసీ జనరల్ సెక్రటరీ పొత్నక్ ప్రమోద్ కుమార్ సతీమణి పొత్నక్ రోజా గత కొన్ని రోజుల క్రితం మృతి చెందారు. తెలంగాణ రాష్ట్ర రోడ్లు భవనాలు , సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట రెడ్డి , ప్రభుత్వ విప్ ఆలేరు శాసనసభ్యులు బీర్ల అయిలయ్య గారితో కలిసి శుక్రవారం రోజు పొత్నక్ రోజా చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించడం జరిగింది. ప్రమోద్ కుమార్ కుటుంబ సభ్యులతో మంత్రి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు , జిల్లా గ్రంథాలయ సంస్థల చైర్మన్ అవేస్ చిస్తి , భువనగిరి పట్టణ మండల పార్టీ అధ్యక్షులు కూర వెంకటేష్ , ఎలిమినేటి కృష్ణారెడ్డి , రాష్ట్ర సేవాదళ్ కార్యదర్శి పిట్టల బాలరాజు , ఎడ్ల శ్రీనివాస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ గ్రావెల్ నిలుపుదల చేయలని అఖిలపక్షం నాయకుల దరఖాస్తు




**వాజేడు పిబ్రవరి 7 మనవార్త** అక్రమంగా తరలిస్తున్న గ్రావెల్ ను నిలుపుదల చేయాలనీ వాజేడు మండల తహసీల్దార్ శ్రీనివాస్ కు మండల బిఆర్ఎస్, కాంగ్రెస్,సిపిఐఎం అఖిలపాక్షం నాయకులు దరఖాస్తు చేసారు.వాజేడు మండలం రెవిన్యూ పరిధిలో 2/6,14/3,34/2,2/5,2/5 సర్వే నెంబర్ లల్లో గ్రావెల్ తీసుకొనుటకు రెవిన్యూ, మైనింగ్ నుండి గుత్తేదర్ పర్మిషన్ తీసుకున్నాడు. కానీ ఈ సర్వే నెంబర్ ల గ్రావెల్ తీయడం చేయకుండా పక్కన ఉన్న ల్యాండ్ లో మైనింగ్ చేస్తు వాజేడు మండలం నుండి ఏటూరునాగారం మండలం గ్రావెల్ తరలిస్తూ ప్రభుత్వ ఆదాయనికి గండి కొడుతున్నాడని గుత్తేదర్ పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని బిఆర్ఎస్ పార్టీ వాజేడు మండల అధ్యక్షులు పెరుమాళ్ళ రామకృష్ణ రెడ్డి, సిపిఐ ఎం రఘపతి, కాంగ్రెస్ నాయకులు విక్రాంత్ తదితరులు వాజేడు మండలం తహసీల్దార్ కు దరఖాస్తు చేసారు.

## సింగరేణి కారుణ్య నియామకాలు డిపెండెన్స్ ఉద్యోగాల టిబి జీకే ఎస్ ధర్నా కార్యక్రమం





**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఫిబ్రవరి 7 ( మన వార్తా ప్రతినిధి)** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం సింగరేణి మారు పేర్లు విజిలెన్స్ పెండింగ్ కేసులు వన్ టైం సెటిల్మెంట్ క్రింద ఉద్యోగ అవకాశం కల్పించాలని హెడ్ ఆఫీస్ ముందు ధర్నా ప్రోగ్రాం లో మద్దతు తెలిపిన టిబి జీకేఎస్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాపు కృష్ణ, ,సెంట్రల్ వైస్ ప్రెసిడెంట్ కూసాని వీరభద్రం ,కార్పొరేటర్ వైస్ ప్రెసిడెంట్ తుమ్మ శ్రీనివాసరావు, కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ గడప రాజయ్య, సెంట్రల్ కమిటీ మెంబర్ కిరణ్ కుమార్,సెంట్రల్ కమిటీ మెంబర్ రాసూ రి శంకర్, కొత్తగూడెం ఏరియా బ్రాంచ్ సెక్రటరీ అశోక్, టీబీజీకేఎసనాయకులు బూర్గుల రవి వెంకటేశ్వర్లు కరాటే శ్రీనివాస్ బి ఆర్ ఎస్ నాయకులు తో గురు రాజశేఖర్ ముస్లిం మైనార్టీ నాయకులు. ఎండీ ఖాజా భక్ష ఎస్.కె షమ్మీ ఉద్దీన్ తదితర నాయకులు పాల్గొన్నారు.

## లక్ష్మీదేవి పల్లి మండలం లో నిరవధిక సమ్మె నిర్వహిస్తున్న పంచాయితీ మల్టీపర్పస్ వర్కర్లకి సంపూర్ణ మద్దతు తెలిపిన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మాల మహానాడు అధ్యక్షులు.పూల రవీందర్




**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఫిబ్రవరి 7 ( మన వార్తా ప్రతినిధి)** కొత్తగూడెం నియోజకవర్గం లోని లక్ష్మీదేవి పల్లి మండలం లో పంచాయతీ కార్మికులు నిర్వహిస్తున్న నిరవధిక సమ్మె కు సంపూర్ణ మద్దతు తెలిపి వారిని ఉద్దేశిస్తూ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మాల మహానాడు అధ్యక్షులు పూల రవీందర్ మాట్లాడుతూ పంచాయతీ కార్మికులకు అటు కేంద్ర ప్రభుత్వం ఇటు రాష్ట్ర ప్రభుత్వం రెండు భాగస్వామ్యంగా వారి యొక్క జీతభత్యాలు ఆధారపడి ఉంటాయి కావున వారు చేసే కష్టానికి జీతాన్ని పెంచాల్సింది పోయి వారి జీవితాన్ని కుదించి 9,500 రూపాయలు గా చేయడం చాలా దారుణం అని వారి కష్టానికి ఎంత జీతం ఇచ్చిన తక్కువ అని నరేంద్ర మోడీ పంచాయతీ కార్మికుల కాళ్లు కడిగి నెత్తిన పోసుకుంటూ వారికి ఏదో వెలగబడుతున్నట్టు ఫోటోలకు ఫోజులు ఇవ్వడం తప్పితే వారు పొట్ట నింపిన పాపాన పోలే మరి ఇదే నా వికసిత్ భారత అంటే అని అదేవిధంగా రాష్ట్రప్రభుత్వం పేదల బడుగు బలహీన వర్గాల పొట్ట కొట్టడమేనా ఇందిరమ్మ రాజ్యం అంటే అని ప్రశ్నిస్తూ గత ప్రభుత్వాలు ఈ బడుగు బలహీన వర్గాలను నిర్లక్ష్యం చేయడం వలనే వారు ఇప్పుడు ఎక్కడ కూర్చున్నారో గుర్తుంచుకొని ఒళ్ళు దగ్గర పెట్టుకొని పేద ప్రజలకు అండగా ఉండాలి తప్పితే పేద ప్రజల పొట్ట కొడితే గత ప్రభుత్వాలకు పట్టిన గతే మీకు పడుతుందని హెచ్చరించడం జరిగింది. ఇప్పటికైనా కళ్ళు తెరుచుకుని వారి యొక్క జీతాలు పెంచి వారికి న్యాయం చేయాలని లేదంటే రానున్న కాలంలో వారు చేసే ఉద్యమంలో మాల మహానాడు కూడా సంపూర్ణ మద్దతు వారికి తెలిపి వారితో పాటు కలిసి పోరాటం చేస్తుందని తెలియజేసినారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు రమేష్, శ్రీనగర్ కాలనీ మాజీ ఉపసర్పంచ్ లగడపాటి. రమేష్, మాజీ వార్డ్ నెంబర్ కొప్పరి. నవతన్,టిఆర్ఎస్ నాయకులు పెచ్చట. శ్రీకాంత్ పంచాయతీ కార్మికులు పాల్గొన్నారు.

# ఆసుపత్రికి వచ్చే రోగులకు నాణ్యమైన వైద్యం అందించాలి...



**-ప్రజలకు వైద్యులు అందుబాటులో ఉండాలి..**

**-హాస్పిటల్ డాక్టర్లకు సిబ్బందికి సూచించిన జిల్లా కలెక్టర్ హనుమంతరావు.**

**యాదాద్రి భువనగిరి జిల్లా ఫిబ్రవరి / 07 / మన వార్త జిల్లా ప్రతినిధి** హాస్పటల్ కు వచ్చే పేషెంట్లకు వైద్యాధికారులు , సిబ్బంది నాణ్యమైన వైద్యం అందించి ప్రజలకు అందుబాటులో ఉండాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంత రావు అన్నారు.శుక్రవారం రోజు భూదాన్ పోచంపల్లి మండల కేంద్రంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని కలెక్టర్ ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా హాజరు రిజిస్టర్ ను పరిశీలించి టి ఎస్ విలియమ్స్ ల్యాబ్ టెక్నీషియన్స్ (గ్రేడ్-2) విధులకు హాజరు కాకపోవడం పై కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేస్తూ ల్యాబ్ టెక్నిషన్స్ కు షోకాజ్ నోటీసులు జారీ చేశారు. ఎంతమంది సిబ్బంది ఉన్నారని వివరాలు అడిగి తెలుసుకున్నారు. వైద్య అధికారులు సమయపాలన పాటించాలని , లేనిచో చర్యలు తప్పవని హెచ్చరించారు. మందుల కొరత లేకుండా చూడాలన్నారు. అత్యవసర విభాగం సిబ్బంది అందుబాటులో ఉండాలని ఆదేశించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిసర ప్రాంతాలను శుభ్రంగా ఉండాలని ఆదేశించారు.ఓ పి రిజిస్టర్ ను తనిఖీ చేస్తూ జనవరి నెలలో 23 , ఈడీలు ఉండగా 07 డెలివరీలు మాత్రమే చేశారని , ఫిబ్రవరి లో 32 ఈ డి డి లు ఉండగా వాటిలో 01 డెలివరీ మాత్రమే చేశారని , వాటి సంఖ్య పెంచాలన్నారు. కలెక్టర్ స్వయంగా ఓ. పి రిజిస్టర్ లో గల నమోదు అయిన పేషంట్ కు ఫోన్ చేసి ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యం మంచిగా అందిస్తున్నారని కావున మీరు ఈ సేవలను ఉపయోగించు కోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## రాందేవ్ ఆసుపత్రి ఆధ్వర్యంలో మెడ, నడుము, వెన్నుముక నొప్పితో బాధపడుతున్న వారికి ఉచిత వైద్య శిబిరం




**కూకట్పల్లి, ఫిబ్రవరి7(మనవార్త ప్రతినిధి)** మెడ, నడుము, వెన్నుముక నొప్పితో బాధపడుతున్న వారికి కూకట్పల్లి మరియు పరిసర ప్రాంతాల ప్రజలకు కూకట్పల్లి లోని రాందేవ్ ఆస్పత్రి వారు శుభవార్త తెలియజేస్తున్నారు. ఈ ఆదివారం ఉదయం 9 గంటల నుండి రెండు గంటల వరకు, జంట నగరాలలో నడుము, మరియు వెన్నుముక సమస్యల నిపుణులైన ప్రముఖులు డాక్టర్ హిమాన్ను ఆర్ ప్రసాద్ గారిచే రాందేవరావు హాస్పిటల్ నందు ఉచిత వైద్య శిబిరం నిర్వహించబడుతుంది. ఈ క్యాంపు నందు డాక్టర్ ను సంప్రదించి ఎక్స్రే మరియు బిఎండి, న్యూరోపతి టెస్ట్, సి బి పి, ఈ ఎస్ ఆర్, సి ఆర్ పి, ఎస్ ఆర్. యూరిక్, ఆసిడ్, ఎస్ ఆర్ ఆర్ ఐ టి బి12 డి, ఆర్ ఏ ఫ్యాక్టర్ డాక్టర్ సలహా మేరకు ఉచితంగా చికిత్స చేయబడును. డాక్టర్ సలహా మేరకు సిటీ స్కాన్ 2000, ఎమ్మార్పీ స్కాన్ 2000కు చేయబడును. ఈ సదవకాశాన్ని వెన్నుముక సమస్యలతో బాధపడుతున్న వారందరూ వినియోగించుకోవాల్సింది గా కోరుతూ ఉచిత శిబిరం నందు అనుభవజ్ఞులైన ఫిజియోథెరఫీ డాక్టర్ పవన్ తో ఫిజియోథెరపీ చికిత్స చేయబడునని రాందేవ్ ఆసుపత్రి సీఈవో డాక్టర్ యోబు తెలిపారు. బాధపడుతున్న వారికి చికిత్స కోసం రాందేవ్ రాందేవ్ రావు హాస్పిటల్ లోని డాక్టర్ హిమాన్ను ఆర్ ప్రసాద్ వైద్య పరీక్షలు చేస్తారని ఆయన తెలిపారు.

## ఇంటర్ నేషనల్ స్థాయిలో శ్రీలంకలో క్రికెట్ కు ఎంపికైన క్రీడాకారులకు ఆర్థిక సహాయం చేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి



**వేములవాడ ఫిబ్రవరి 07 (మన వార్త ప్రతినిధి దెబ్బట్టి ప్రవీణ్ )**రాజన్న సిరిసిల్లా జిల్లా వేములవాడ వాగ్దేవి హైస్కూల్ లో చదువుతున్న బీసీ కులానికి చెందిన నేరేళ్ళ శివ సుధన్వీ మల్యాల గ్రామము,చందుర్తి మండలం మరియు వాణిక చైతన్య నాంపల్లి గ్రామానికి చెందిన క్రికెట్ క్రీడాకారులు ఇటీవల హిమాచల్ ప్రదేశ్ లో జరిగిన క్రికెట్ టోర్నమెంట్లో పాల్గొని విజయాన్ని సాధించి చాంపియన్ ట్రోపి అందుకున్న క్రికెట్ క్రీడాకారులను బీసీ సాధికారిత సంఘం గౌరవ అధ్యక్షులు కొండ దేవయ్య మరియు ఉమ్మడి కరీంనగర్ జిల్లా బీసీ సాధికారిత సంఘం అధ్యక్షులు పొలాస నరేందర్ నిన్న రాత్రి మున్నూరు కాపు సంఘ భవనంలో శాలువాతో సన్మానించి వారిని అభినందించారు. హిమాచల్ ప్రదేశ్ లో క్రికెట్ టోర్నమెంట్లో పాల్గొని చాంపియన్ ట్రోపీ సాధించిన శివ సుధన్వీ,చైతన్యలు ఈ నెల 28 న ఇంటర్ నేషనల్ స్థాయిలో శ్రీలంకలో జరిగే క్రికెట్ టోర్నమెంట్లో పాల్గొని,క్రికెట్ ఆడుటకు ఎంపికైనారు.భారత దేశం నుండి జరిగే క్రికెట్ మ్యాచ్ లో మన తెలంగాణలోని మన ప్రాంతం నుండి పాల్గొనడం మనకు గర్వకారణం అని కొండ దేవయ్య, పొలాస నరేందర్ అన్నారు.ఇంటర్ నేషనల్ స్థాయిలో, శ్రీలంకలో జరిగే క్రికెట్ టోర్నమెంట్లో పాల్గొని క్రికెట్ మ్యాచ్ ఆడుటకు గాను అయ్యే విమాన ప్రయాణం,వసతి సౌకర్యం మరియు బోజన సౌకర్యం తదితర ఖర్చులను స్పోర్ట్స్ అథారిటీ వారు మరియు రాష్ట్ర ప్రభుత్వం వారు భరించాలని కొండ దేవయ్య, పొలాస నరేందర్ లు ప్రభుత్వాన్ని కోరారు.బీసీ విద్యార్థులు క్రీడల్లో నైపుణ్యం ఉన్నప్పటికీ,ఆర్థిక స్థోమత బాగలేనందున రాష్ట్ర ప్రభుత్వం పూర్తి స్థాయిలో సహాయాన్ని అందించాలన్నారు.ఇంటర్ నేషనల్ స్థాయిలో క్రికెట్ టోర్నమెంట్లో పాల్గొనే విధంగా క్రీడాకారులను తయారు చేసిన వాగ్దేవి పి.టీ.దొబ్బ మహేష్,స్కూల్ కరస్పాండెంట్ గుండెల్లి పర్శరాములు,రామకృష్ణ,శ్రీనివాస చారీ, శ్రీనివాస నాయక్ లను కొండ దేవయ్య, పొలాస నరేందర్ లు అభినందించారు.కార్యక్రమంలో బీసీ సాధికారిత సంఘం జిల్లా ఉపాధ్యక్షులు మారం కుమార్, జిల్లా అధికార ప్రతినిధి మైలారం రాముతో పాటు పలువురు స్కూల్ విద్యార్థులు పాల్గొన్నారు.

## అలయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో మజ్జిగ పంపిణీ కార్యక్రమం




**ఇల్లంతకుంట ఫిబ్రవరి: 07 (మన వార్త ప్రతినిధి బొంగోని రాజు)**
ఇల్లంతకుంట మండల కేంద్రంలో నిర్మిస్తున్న శ్రీ హరిహర పుత్ర అయ్యప్ప దేవాలయ నిర్మాణం,అయ్యప్ప స్వామి విగ్రహ ప్రతిష్ట మహోత్సవం సందర్భంగా నేడు అలయన్స్ క్లబ్ 137/ఏ ఆధ్వర్యంలో మజ్జిగ పంపిణీ కార్యక్రమం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో అలయన్స్ క్లబ్ అధ్యక్షులు,అల్లాడి ఆనంద్ శర్మ,ప్రధాన కార్యదర్శి కూనబోయిన బాలరాజు,కోశాధికారి మొగిల్ల బాబు,పీఆర్వో బండారి నర్సయ్య,మీడియా ఇంచార్జ్,దయ్యాల సురేష్,అలయన్స్ క్లబ్ సభ్యులు,భక్తులు,గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ఆగిఉన్నట్రాక్టర్ ను ఢీకొట్టి వ్యక్తి మృతి..



**జమ్మికుంట, ఫిబ్రవరి 07, (మన వార్త ప్రతినిధి) :**
ఆగివున్న ట్రాక్టర్ ను ఢీకొని వాహాదారుడు మృతి చెందిన సంఘటన జమ్మికుంట మండలంలో చోటు చేసుకుంది. జమ్మికుంట మండలం కొరపల్లి గ్రామ శివారులో ఇల్లందకుంట గ్రామానికి చెందిన పెద్ది భాస్కర్ (35) అనే వ్యక్తి ఆగి ఉన్న ట్రాక్టర్ ను ఢీకొట్టి అక్కడికక్కడే మృతి చెందాడు. పూర్తి వివరాల్లోకి వెళ్తే ఇల్లధకుంట మండలానికి చెందిన పెద్ది భాస్కర్ పెద్దపల్లి జిల్లా కేంద్రంలో ప్రైవేటు ఉద్యోగం చేస్తూ తిరిగి స్వగ్రామమైన ఇల్లంతకుంటకు వస్తుండగా మార్గమధ్యంలో కోరపల్లి గ్రామంలో ఆగి ఉన్న ట్రాక్టర్ ను వెనుక నుండి బలంగా ఢీకొట్టడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుడికి భార్య తో పాటు నాలుగు సంవత్సరాల కుమార్తె ఉన్నారు. భాస్కర్ మృతితో ఇల్లందకుంట గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి.

### v3 న్యూస్ ఛానల్ నూతన సంవత్సర క్యాలెండర్ను ఆవిష్కరించిన గురుజి డాక్టర్ శ్రీ దేవదాస్ స్వామి



**వేములవాడ ఫిబ్రవరి 07 ( మన వార్త ప్రతినిధి దెబ్బట్టి ప్రవీణ్ )**
రాజన్న సిరిసిల్ల జిల్లా బోయిన్పల్లి మండలం స్తంభంపల్లి సాయిబాబా ఆలయంలో న్యూస్ ఛానల్ నూతన సంవత్సర క్యాలెండర్న గురువారం రోజున గురూజీ డాక్టర్ శ్రీ శ్రీ శ్రీ దేవదాస్ స్వామి చేతుల మీదుగా నూతన సంవత్సర క్యాలెండర్ను ఆవిష్కరించడం జరిగింది. వి త్రీ న్యూస్ ఛానల్ నూతన సంవత్సర క్యాలెండర్ను ఆవిష్కరించిన అనంతరం గురూజీ డాక్టర్ శ్రీ శ్రీ శ్రీ దేవదాస్ స్వామి మాట్లాడుతూ ప్రభుత్వం నుండి వెలువడే ప్రతి విషయాలను ప్రజలకు చేరవేస్తూ నిత్యం ప్రజల కోసం నిరంతరం ప్రజాసేవలో ప్రజల పక్షానఉండే వారే జర్నలిస్ట్ లు అని అన్నారు. న్యూస్ యజమాన్యానికి ఈ సందర్భంగా అభినందనలు తెలిపారు. న్యూస్ ఛానల్ క్యాలెండర్ ను భక్తులతో ఘనంగా ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో న్యూస్ రాజన్న సిరిసిల్ల జిల్లా ఇంచార్జ్ దెబ్బేటి ప్రవీణ్, రామకృష్ణ గౌడ్, బొడ్డు రాములు, యాదగిరి, కమలాకర్ రెడ్డి , గణేష్ గౌడ్,వేణు,మరియు భక్తులు పాల్గొన్నారు.

### విత్రి న్యూస్ ఛానల్ నూతన సంవత్సర క్యాలెండర్ను ఆవిష్కరించిన శ్రీ రాజరాజేశ్వర ఆర్యవైశ్య

## వాసవి నిత్యణ్యసత్రం అధ్యక్షులు కృషి రత్న బుస్స శ్రీనివాస్

**వేములవాడ ఫిబ్రవరి 07 ( మన వార్త ప్రతినిధి దెబ్బట్టి ప్రవీణ్ )**



రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణంలోని శ్రీ రాజరాజేశ్వర ఆర్యవైశ్య నిత్యన్య సత్రంలో v3 న్యూస్ ఛానల్ నూతన సంవత్సర క్యాలెండర్న శుక్రవారం రోజున శ్రీ రాజరాజేశ్వర ఆర్యవైశ్య వాసవి నిత్యణ్యసత్రం అధ్యక్షులు కృషి రత్న బుస శ్రీనివాస్ చేతుల మీదుగా నూతన సంవత్సర క్యాలెండర్ను ఆవిష్కరించడం జరిగింది. వి త్రీ న్యూస్ ఛానల్ నూతన సంవత్సర క్యాలెండర్ను ఆవిష్కరించిన అనంతరం అధ్యక్షులు బుస శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రభుత్వం నుండి వెలువడే ప్రతి విషయాలను ప్రజలకు చేరవేస్తూ నిత్యం ప్రజల కోసం నిరంతరం ప్రజాసేవలో ప్రజల పక్షానఉండే వారే జర్నలిస్ట్ లు అని అన్నారు. v3 న్యూస్ యజమాన్యానికి ఈ సందర్భంగా అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కోశాధికారి కటకం కిషన్, మేనేజర్ మదూరి శ్రీనివాస్, %జ%3 న్యూస్ జిల్లా స్టాప్ రిపోర్టర్ దెబ్బేటి ప్రవీణ్ శ్రీధర్ పాల్గొన్నారు.

## పురుగుల మందు తాగి వ్యక్తి మృతి..

**జమ్మికుంట, ఫిబ్రవరి 07( మన వార్త ప్రతినిధి):**
అప్పుల పాలై మనస్తాపంతో పురుగుల మందు తాగి చికిత్స పొందుతూ వ్యక్తి మృతి చెందినట్లు మృతి భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు పట్టణ సీఐ వరంగంటి రవి తెలిపారు. సిఐ వివరాల ప్రకారం జమ్మికుంట మండలం విలాసాగర్ గ్రామానికీ చెందిన నెల్లి శంకరయ్య(65) మూడు సంవత్సరాల నుంచి కొంత భూమిని కౌలుకు తీసుకొని వ్యవసాయం చేస్తున్నాడు. దిగుబడి సరిగా రాక అప్పుల పాలై అప్పులు చెల్లించడం ఎలా వారం నుండి మనస్థాపానికి గురవుతూ గురువారం ఉదయం పొలం వద్దకు వెళ్లి అక్కడే గడ్డి మందు తాగగా జమ్మికుంటలోని ప్రైవేట్ ఆసుపత్రిలో అడ్మిన్ చేశారు. చికిత్స పొందుతూ శుక్రవారం ఉదయం మృతి చెందినట్లు మృతుని భార్య నెల్లి లక్ష్మి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు స్పష్టం చేశారు.

## ప్రమాదకరంగా మారిన మురికి కాలువ నిర్మాణం..



**-పూర్తి చేయక వదిలేసిన కాంట్రాక్టర్ ...**
**-హడావిడిగా మొదలు పెట్టారు...**
**-మధ్యలోనే వదిలేశారు....**
**జమ్మికుంట, ఫిబ్రవరి 07( మన వార్త ప్రతినిధి):**
హుజురాబాద్ నియోజకవర్గం జమ్మికుంట పట్టణంలో రిలయన్స్ పెట్రోల్ పంపు ముందు ప్రధాన రోడ్డు కు ఆనుకొని ఉన్న మురికి కాలువ నిర్మాణం మధ్యలో ఆపేసిన కారణంగా ప్రమాదలకు నిలువు గా మారింది. 2021 లో జరిగిన ఉపఎన్నికల ముందు నిర్మాణం చేపట్టి అసంపూర్తిగా ఆపేసిన మురికి కాలువ నిర్మాణం (ఇప్పటికి) నాలుగు సంవత్సరాలు గడచినా పూర్తి కాకపోవడంతో వాహనదారులు,పాదచారులు ఇబ్బందులకు గురవుతున్నారు. గతంలో ఒక కారు మరియు ఆటో ఇందులో పడగా ఇప్పటికి పూర్తి నిర్మాణం 15 మీటర్ల వరకు చేయలేక పోతున్నారు. పలుమార్లు పాలకవర్గానికి, అధికారులకు సమస్య విన్నవించిన నిమ్మకు నీరెత్తనట్లు వ్యవహారిస్తున్నారు.హడావిడిగా సంపూర్తిగా పనులు చేసి కాంట్రాక్టర్ జేబులు నింపుకున్నారు.పన్నుల వసూళ్లలో పట్టణానికి మంచి పేరు వచ్చి ముందంజలో ఉంది. కాని అసంపూర్తి పనులతో వెనుకంజలో వుందని ప్రజల ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఉప ఎన్నికలు జరిగాయి,మళ్ళీ అసెంబ్లీ ఎన్నికలు జరిగాయి,మున్సిపల్ పాలక మండలి కాలపరిమితి ముగిసింది. కాని పనులు మాత్రం ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా తయారైంది అని ప్రజలు వాపోతున్నారు. దీనిపై కలెక్టర్ స్పందించి వెంటనే పనులు పూర్తి అయ్యేలాగా చర్యలు తీసుకోవాలని,పనులు పూర్తి చేసే లోపు ప్రమాదాలు జరగకుండా రక్షణ ఏర్పాటు చేయాలని ప్రజలు,వాహనదారులు, పాదచారులు కోరుతున్నారు.

## విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని పరకాల పట్టణంలో డీఈఓను కలిసిన ఎస్ఎఫ్ఐ నాయకులు



**ఫిబ్రవరి 07బీ హన్మకొండ జిల్లాబీ పరకాల మండలంబీ(మన వార్త ప్రతినిధి రమేష్)**
విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని హనుమకొండ డీఈఓ వసంతి మేడంను పరకాల ఎంఈఓ ఆఫీసులో కలవడం జరిగింది, పరకాల పట్టణంలో ప్రభుత్వ స్కూల్లో కనీసం మౌలిక సదుపాయం లేక విద్యార్థులు తీవ్రమైన,ఇబ్బందులకు గురవుతున్నారని హనుమకొండ జిల్లాలో ఉన్న విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని ఎస్ఎఫ్ఐ నాయకులు డీఈఓను కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు బొచ్చు కళ్యాణ్ పరకాల మండల అధ్యక్షుడు మడికొండ ప్రశాంత్ పాల్గొన్నారు.

## ప్రాథమిక పాఠశాల వంట గది పరిస్థితి తలకొండపల్లి వంట గది పరిస్థితి చుస్తే సిగ్గు చేటు..



**ఫిబ్రవరి 7 మన వార్తా ప్రతినిధి**
బీజేవైఎం కల్వకుర్తి అసెంబ్లీ కన్వీనర్ పద్మ అనిల్ మాట్లాడుతూ తలకొండపల్లి మండల కేంద్రంలో మూడు,నాలుగు సంవత్సరాల నుండి వంటగది పరిస్థితిసమస్యనుఅధికారుల, నాయకుల దృష్టికీ తీసుకెళ్లిన ఎన్ని సార్లు వినతి పత్రాలు, ఇచ్చిన పట్టించుకున్న వారు లేరు. పైన రేకులు మరియు నేలపై బెద్దు(బండలు) లేకపోవడంతో కూరగాయలు కోయడం వల్ల వంటలో ఇసుక, రావడంతో విద్యార్థులు ఇబ్బందిపడుతున్నారు. తలుపులు, కిటికీలు లేకపోవడంతో పంది కొక్కులు, ఎలుకల రంధ్రాలు ఎక్కువైనావి. వర్షాకాలం వర్షాలతో ఇబ్బంది, వేసవి కాలం ఎండలతో ఇబ్బంది,విద్యార్థులు, వంట చేసేవారు తీవ్ర ఇబ్బందులకు గురి అవుతుఆవేదనకు గురిఅవుతున్నారు. దాతలు ముందుకువచ్చిసహకారంఅందించగలరు. నావంతు సహకారం ఇవ్వడానికి నేను సిద్ధంగా ఉన్న కార్యక్రమంలో పద్మ అనిల్ ముదిరాజ్, పద్మ గణేష్ ముదిరాజ్, రాజ్ కుమార్, మధుకర్, సంపత్ పాల్గొన్నారు.

## అధికారులు ఇందిరమ్మ కమిటీలను కలుపుకొని పోవాలికమిటీ సభ్యులను నిర్లక్ష్యం చేస్తే సహించేది లేదు



**ఫిబ్రవరి 7 మన వార్తా ప్రతినిధి**
**-ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి స్పష్టీకరణ..**
జడ్చర్లనియోజకవర్గంలోఇందిరమ్మ కమిటీల ఆమోదంతోనే అధికారులు ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేయాలని జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి కోరారు. కమిటీ సభ్యులు లేకుండా గ్రామాలలో లబ్ధిదారుల గురించి విచారణ, సర్వే కార్యక్రమాలు కూడా చేయకూడదని స్పష్టం చేసారు. ఇందిరమ్మ ఇళ్లకు సంబంధించిన ప్రక్రియను పూర్తి చేసే క్రమంలో కొన్ని గ్రామాల్లో అధికారులను ఇందిరమ్మ కమిటీ సభ్యులను పట్టించుకోవడం లేదనే ఫిర్యాదులు తన దృష్టికి వచ్చాయని శుక్రవారం మీడియాకు విడుదల చేసిన ఒక ప్రకటనలో తెలిపారు. ఈ విధంగా అధికారులు ఏకపక్షంగా వ్యవహరించిన ప్రాంతాల్లో కమిటీ సభ్యులు నిరసన తెలిపారని కూడా తన దృష్టికి వచ్చిందన్నారు. అయితే గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో అర్హులైన లబ్దిదారులనుగుర్తించడంలోనూ, అనర్హులను ఏరివేయడంలోనూ ఇందిరమ్మ కమిటీ సభ్యులు కీలకమని అనిరుధ్ రెడ్డి గుర్తు చేసారు. ఇందిరమ్మ కమిటీ సభ్యుల ప్రమేయం లేకుండా అధికారులు సిద్ధం చేసిన ఇందిరమ్మ గృహ లబ్ధిదారుల జాబితాలు ఫైనల్ కాదని మరోసారి పునరుద్ఘాటించారు. అధికారులు అన్ని ప్రాంతాల్లోనూ ఇందిరమ్మ లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియలో ఇందిరమ్మ కమిటీ సభ్యులను కలుపుకొని పోవాలని సూచించారు. కమిటీ సభ్యులను అదికారులు నిర్లక్ష్యం చేసే సహించేది లేదని పేర్కొన్నారు.

## కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి కృషితో...



**ఫిబ్రవరి 7 మన వార్తా ప్రతినిధి.**
**-వివిధ గ్రామాలకు 28 పనులకు సిఆర్ఆర్ ఫండ్ ఎస్సీ సబ్ ప్లాన్ ద్వారా 1.30 లక్షల నిధులు మంజూరు...**
**-డీసీసీ అధికార ప్రతినిధి గూడూరు శ్రీనివాస్ రెడ్డి..**
కడ్తాల్ మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో డీసీసీ అధికార ప్రతినిధి గూడూరు శ్రీనివాస్ రెడ్డి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు యాట నర్సింహ, మండల పార్టీ అధ్యక్షుడు బీచ్యా నాయక్ మరియు నాయకులతో కలిసి మాట్లాడుతూ కల్వకుర్తి నియోజకవర్గ కడ్తాల్ మండల్ వివిధ గ్రామాలకు ఎస్సీ సబ్ ప్లాన్ ద్వారా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో శాసనసభ్యులు కసిరెడ్డి నారాయణ రెడ్డి సహాకారంతో కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం 28 పనులకు సిఆర్ఆర్ ఫండ్ ఎస్సీ సబ్ ప్లాన్ ద్వారా డ్రైనేజీ మరియు సీసీ రోడ్లకు 1.30 లక్షల నిధులు మంజూరు అయ్యాయని అన్నారు. ప్రజా సంక్షేమ అభివృద్దే ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. కడ్తాల్ మండలాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చెందాలనే దిశగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో శాసనసభ్యులు కసిరెడ్డి నారాయణ రెడ్డి గారి సహాకారంతో అభివృద్ది చేసేందుకు తాము అన్ని విధాలుగా కృషీ చేస్తున్నామని అన్నారు. శనివారము రోజున కడ్తాల్ పట్టణంలో డ్రైనేజీ మరియు సీసీ రోడ్లకు 35 లక్షల నిధులు మంజూరైన అభివృద్ధి శంకుస్థాపన కార్యక్రమాలకు ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే శ్రీ కసిరెడ్డి నారాయణ రెడ్డి మరియు ఇతర ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొంటారని, ఈ కార్యక్రమానికి ప్రతి ఒక్కరు విచ్చేసి అభివృద్ధి కార్యక్రమంలో పాల్గొన్నాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో డైరెక్టర్ వెంకటేష్, కిసాన్ సెల్ అధ్యక్షులు బాలరాజు, నాయకులు యాదగిరి రెడ్డి జంగీర్ అలి, సత్యం యాదవ్, రంగారెడ్డి జిల్లా యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి క్యామ రాజేష్, మండల యూత్ అధ్యక్షులు బోసురవి, ఎస్సీ సెల్ నాయకులు ఎర్రోళ్ల శ్రీకాంత్, రమేష్ నాయక్, సెవ్యా, శ్రీను నాయక్ మరియు తదితరులు ఉన్నారు.

## ఉమ్మడి ఆస్తి విషయంలో గడ్డి మందు తాగి వ్యక్తి మృతి



**జమ్మికుంట, ఫిబ్రవరి 07( మన వార్త ప్రతినిధి):**
ఉమ్మడి ఆస్తి విషయంలో మనస్తాపానికి గురై గడ్డి మందు తాగి చికిత్స పొందుతూ వ్యక్తి మృతి చెందినట్లు మృతిని భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు పట్టణ సీఐ రవి తెలిపారు. సిఐ వివరాల ప్రకారం జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని మోత్కులగూడెంకు చెందిన పొనగంటి రమేష్ (42) అనే వ్యక్తి ఉమ్మడి ఆస్తుల విషయంలో తరచూ గొడవలు జరుగుతుండడంతో మనస్థాపానికి గురై గత నెల 29న గడ్డి మందు తాగి కరీంనగర్ లోని గుడ్ లైఫ్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ఈ నెల 6న మృతి చెందినట్లు మృతిని భార్య సృజన ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు సిఐ తెలిపారు.

## బీమా చట్ట సవరణ బిల్లు 2024 ను తిరస్కరించాలి




**- ఏఐఐఈఏ హుజురాబాద్ బ్రాంచ్ అధ్యక్షుడు బొంకూరి కుమార్ స్వామి...**
**హుజురాబాద్:ఫిబ్రవరి07( మన వార్త ప్రతినిధి):**
కేంద్ర ప్రభుత్వం తీసుకు వస్తున్న 2024 బీమా చట్ట సవరణ బిల్లును ప్రతి ఒక్కరు తిరస్కరించాలని ఆల్ ఇండియా ఇన్సూరెన్స్ ఎంప్లాయిస్ అసోసియేషన్ (ఏఐఐఈఏ) హుజురాబాద్ బ్రాంచ్ అధ్యక్షుడు బొంకూరి కుమార్ స్వామి కోరారు. బీమా చట్ట సవరణ బిల్లును వ్యతిరేకిస్తూ శుక్రవారం పట్టణంలో ప్రజలకు అవగాహన కల్పించారు. చట్ట సవరణ బిల్లు ద్వారా వచ్చే ఇబ్బందులను ప్రజలకు వివరిస్తూ కరపత్రాలు పంపిణీ చేశారు. అనంతరం కుమార్ స్వామి మాట్లాడుతూ... రానున్న పార్లమెంట్ బడ్జెట్ సమావేశాల్లో తిరోగమన బీమా సవరణ బిల్లు 2024 ను ప్రవేశ పెట్టేందుకు కేంద్ర ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. పాలసీదారులకు, సాధారణ పౌరులకు, ప్రభుత్వ రంగ బీమా పరిశ్రమ ప్రయోజనాలకు విఘాతం కలిగించే ఈ అనాలోచిత బీమా చట్ట సవరణలను పోరాటాల ద్వారా ప్రతిఘటించాలని పిలుపునిచ్చారు. ఆల్ ఇండియా ఇన్సూరెన్స్ ఎంప్లాయిస్ అసోసియేషన్ (ఏఐఐఈఏ) నేతృత్వంలో బీమా ఉద్యోగులు బీమా చట్ట సవరణల బిల్లు 2024 కు వ్యతిరేకంగా తీవ్ర పోరాటానికి, సమ్మెతో 'సహా ఇప్పటికే సంసిద్ధంగా ఉన్నామన్నారు. భారతీయ బీమా పరిశ్రమకు ఏమాత్రము అవసరం లేని ఈ సవరణలు అటు భారతదేశ ఆర్థిక వ్యవస్థకు గాని, పాలసీదారులకు గాని ఎటువంటి ప్రయోజనాన్ని చేకూర్చక పోగా, బీమా పరిశ్రమకు తప్పకుండా ప్రతికూలంగా మారుతాయన్నారు. బీమా జాతీయకరణ జరిగిన 1956 కంటే ముందు దేశీయ బీమా రంగంలో నెలకొని ఉన్న ఆర్థిక మోసాలకు, పాలసీదారుల వంచన వంటి పరిస్థితులకు, ఈ సవరణలు తప్పక దారి తీస్తాయన్నారు. ఈ చట్ట సవరణ బిల్లును ప్రతిఒక్కరు తీవ్రంగా ప్రతిఘటించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐఐఈఏ బ్రాంచ్ కార్యదర్శి ఆకుల చందర్, పి శ్రీనివాస్, రిచిత్ రెడ్డి, అంజలి, ఆర్ కుమారస్వామి, ఏం. ప్రేమకుమార్, ఎల్ఐసి ఉద్యోగులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## యువతి వివాహానికి బి.టి.ఆర్ ఫౌండేషన్ ఆర్థిక సహాయం



**ఇల్లంతకుంట ఫిబ్రవరి: 07 (మన వార్త ప్రతినిధి బొంగోని రాజు)**
ఇల్లంతకుంట మండలంలోని అనంతారం గ్రామానికి చెందిన బత్తిని స్వరూప-ఎల్లయ్య కూతురు సాత్విక (రేవతి)-మనోజ్,వివాహనికి గురువారం రోజున 10 వేల రూపాయల విలువగల టేకు మంచాలను బీ.టి.ఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు బెంద్రం తిరుపతి రెడ్డి అందజేశారు.ఫౌండేషన్ వ్యవస్థాపకులు మాట్లాడుతూ ఇల్లంతకుంట మండలంలోని పేద కుటుంబాల ఆడబిడ్డల వివాహాలకి ఎల్లప్పుడూ సహాయం అందజేస్తామన్నారు.ఈ సహాయ సేవ శుభ కార్యక్రమంలో పాల్గొన్న ఫౌండేషన్ సేవ ప్రతినిధులు,నాయకులు మాజీ సర్పంచ్ ల ఫోరం మండల అధ్యక్షులు చల్ల నారాయణ,సింగరి శ్రీనివాస్,చల్ల అంజి,బొల్లం పరుశరాములు,వొల్లాల వెంకటేశం గౌడ్,అక్కెం నాగరాజ్,బొల్లం శ్రీనివాస్,బత్తిని రాజు,గజ్జల శ్రీనివాస్,మోడీ రాజేష్,సింగరి రాజయ్య,చిట్టి సీతారాం రెడ్డి,ధారవేణి పరుశరాములు,రెడ్డివాడ శ్రీనివాస్ తదితరులు నూతన వధువును ఆశీర్వదించినారు.

## ఘనంగా అయ్యప్ప విగ్రహ ప్రాణప్రతిష్ట...



**ఇల్లంతకుంట ఫిబ్రవరి: 07 (మన వార్త ప్రతినిధి బొంగోని రాజు)**
ఇల్లంతకుంట మండల కేంద్రంలో శుక్రవారం అయ్యప్ప స్వామి ఆలయ ప్రాణ ప్రతిష్ట మహోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మానకొండూరు ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ హాజరై ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆలయ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానన్నారు ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి ఆలయంలో వసతుల కల్పనకు ప్రయత్నం చేస్తానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## పద్మావతి అమ్మవారికి కుంకుమార్చన సేవ....




**-వేణుగోపాల స్వామికి నవ కలుష పంచామృతాభిషేకం ...**
**యాదాద్రి భువనగిరి జిల్లా ఫిబ్రవరి / 07 / మన వార్త జిల్లా ప్రతినిధి**
యాదాద్రి తిరుమల స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి దేవస్థానంలో రోజువారి నిత్య కైంకర్యములలో భాగంగా శుక్రవారం రోజును పురస్కరించుకొని రోహిణి నక్షత్రం సందర్భంగా మదన వేణుగోపాల స్వామి వారికి నవ కలుష పంచామృత అభిషేకాన్ని ఘనంగా నిర్వహించారు. ఉదయం 7 గంటలకు శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని మణి మయ శోభిత స్వర్ణాభరణాలతో పరిమళభరిత పుష్పమాలలతో ఘనంగా అలంకరించి స్వామి వారికి సహస్ర నామార్చన సేవను నిర్వహించారు. ఉదయం 10:30 లకు శ్రీ పద్మావతి గోదాదేవి సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి వారికి పట్టు పీతాంబరాలు ధరింపజేసి సువర్ణ భరిత వజ్రాభరణాలతో , సుగంధ భరిత పుష్పమాలలతో అలంకరించి విశిష్ట కళ్యాణ మహోత్సవాన్ని శ్రీవారి కళ్యాణ మండపంలో వేదమంత్రాలతో మంగళ వాయిద్యాల నడుమ ఆలయ ప్రధాన అర్చకులు దిట్టకవి శ్రవణాచార్యులు దివ్యకరములచే అంగరంగ వైభవంగా నిర్వహించారు. స్వామివారి నిత్య అన్న ప్రసాద వితరణ కార్యక్రమంలో భాగంగా నేడు సుమారు 2600 మందికి పైగా భక్తులు నిత్యాన్న ప్రసాదాన్ని స్వీకరించారు. సాయంత్రం 6:30 లకు స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని మాడవీధులలో శోభాయ మానంగా ఊరేగిస్తూ తిరువీధి ఉత్సవ సేవను ఘనంగా నిర్వహించారు. అనంతరం శ్రీ వేంకటేశ్వర స్వామి వారు దేదీప్యమానంగా వెలుగుతున్న సహస్ర దీప కాంతుల నడుమ ఊయలలో ఆసీనులు కాగా భక్తులు నయనానందకరంగా శ్రీవారినీ దర్శించుకున్నారు. స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారి దివ్య క్షేత్రంలో సకలైశ్వర్య ప్రధాయిని అయిన శ్రీ పద్మావతి అమ్మవారికి అష్టోత్తర శతనామాలతో , విశేష కుంకుమార్చన సేవ చేయడం జరిగిందని ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త మానేపల్లి రామారావు చైర్మన్లు మానేపల్లి మురళీకృష్ణ గోపికృష్ణ తెలిపారు.

## ఆగి ఉన్న ట్రాక్టర్ ను బైకు ఢీకొని వ్యక్తి మృతి



**జమ్మికుంట,ఫిబ్రవరి7(మనవార్త )**
జమ్మికుంట మండలంలోని కోరపెల్లి గ్రామంలో ఆగి ఉన్న ట్రాక్టర్ ను బైక్ ఢీకొని వ్యక్తి మృతి చెందాడు. స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ఇల్లంతకుంట మండల కేంద్రానికి చెందిన పెద్ది భాస్కర్(35) పెద్ద పెల్లి జిల్లా కేంద్రం గోదాంలో సూపర్వైజర్ గా పని చేస్తున్నాడు.భార్య, పిల్లల ను గురువారం ఇంటికి పంపించాడు .శని, ఆదివారాలు సెలవు కావడంతో తన స్వగ్రామానికి బైక్ పై వస్తున్నాడు. ఈ క్రమంలో కొరపెల్లి గ్రామంలో ఆగి ఉన్న ట్రాక్టర్ ను బైకు ఢీకొని అక్కడికక్కడే మరణించాడు. విషయం తెలుసుకున్న పట్టణ సీఐ వరగంటి రవి ఘటన స్థలానికి చేరుకున్నారు. ప్రమాద వివరాలను స్థానికులు అడిగి తెలుసుకున్నారు. మృతునికి భార్య వర్షిని, పాప ,బాబు ఉన్నారు. భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పట్టణ సిఐ వరగంటి రవి తెలిపారు.

## తండేల్' విజయం పట్ల నాగచైతన్య ఆనందం




తన కొత్త సినిమా 'తండేల్' విజయం పట్ల నాగచైతన్య ఆనందం వ్యక్తం చేశారు. ఆ మూవీ సక్సెస్ సెలబ్రేషన్స్ అనంతరం మీడియాతో మాట్లాడారు. నాగచైతన్య మాట్లాడుతూ.. "సినిమాని ఆదరించిన తెలుగు ప్రేక్షకులకు కృతజ్ఞతలు. ఉదయం నుంచి సోషల్ మీడియాలో ఎన్నో మెసేజ్‌లు, ఫోన్‌కాల్స్ వచ్చాయి. చాలా ఆనందంగా ఉంది. ఇంత పాజిటివిటీ చూసి ఎంతో కాలమైంది. నేను మిస్ అయింది మళ్లీ తిరిగొచ్చింది. మార్నింగ్ నుంచి హిట్ టాక్‌తో సినిమా ప్రదర్శితమవుతోంది. ఫ్యామిలీ ఆడియన్స్ ఇంకా ఎక్కువ మంది థియేటర్లకు వెళ్లి సినిమా చూడాలని ఆశిస్తున్నా. వారికి నచ్చే అంశాలెన్నో ఇందులో ఉన్నాయి. వాళ్లు చూస్తే ఈ సినిమాకి మరింత మంచి పేరు వస్తుందని నమ్ముతున్నా. నా నటనకు వచ్చే ప్రశంసల్లో సగం సంగీత దర్శకుడు దేవిశ్రీ ప్రసాద్‌కే దక్కుతాయి. అంత బాగా నేపథ్య సంగీతం అందించాడు. 'బుజ్జి తల్లి' పాట మరో వెర్షన్ ఇవ్వడం వల్ల క్లైమాక్స్ మరో స్థాయికి వెళ్లింది. నన్ను నమ్మి ఈ సినిమా అవకాశం ఇచ్చిన దర్శక, నిర్మాతలకు ధన్యవాదాలు" అని పేర్కొన్నారు. పండగ ప్రారంభం అని అల్లు అరవింద్ పేర్కొన్నారు. సెలబ్రేషన్‌కు సాయి పల్లవి హాజరుకాకపోవడంతో మిస్ అవుతున్నామన్నారు. ఇకపై పారితోషికం పెంచుతావా? అంటూ దేవిశ్రీ ప్రసాద్‌ను ఆట పట్టించారు. "ఏయే సన్నివేశాలకు థియేటర్లలో ప్రేక్షకుల నుంచి ఎలాంటి స్పందన వస్తుందని సినిమా నిర్మాణ దశలో అనుకున్నామో అదే జరిగింది" అని చందూ సంతోషం వ్యక్తం చేశారు. "రీ రికార్డింగ్ సినిమా బాగా తీయడంపైనే ఆధారపడి ఉంటుంది. ఈ చిత్రం విషయంలో క్రెడిట్ చందూదే. చైతన్య, సాయి పల్లవి నటన అద్భుతం. అరవింద్ సర్ మాకు పెద్ద తండేల్" అని దేవిశ్రీ ప్రసాద్ అన్నారు.